
# ఆశ-నిరాశ-ఆశ

పెద్దింటి అశోక్ కుమార్



వరిచేను కోతకొచ్చింది. గాలితాకిడికి పైరు అలలు అలలుగా కదులుతున్నది. బంగారు పలకల్ని నిండుగా అతికించినట్టు ధాన్యం మెరుస్తుంది. గట్టుమీద కూర్చుండి చూస్తున్న నర్సింలు మనసు పులకరించింది. ఆప్యాయంగా పైరును తడిమాడు... ఏదో వింత అనుభూతి, తృప్తి.

"నర్సన్నా. పొలం కోతకొచ్చిందిగదా. కోసి కుప్పవేయించు. ఈ పంటతో నీ బాధలన్నీ తీరుతాయి. అప్పులు తీరుతాయి. కూతురు పెళ్లికూడా చేయొచ్చు" అటువైపు వచ్చిన సత్తయ్య అన్నాడు.

"నాకిప్పుడు చాలా ఆనందంగా ఉంది సత్తయ్యా. ఆరునెలల క్రితం ఇదంతా వట్టి బీడుభూమిగా ఉండేది. ఎకరం పొలాన్నీ, నగలను అమ్మి దీనిని ఆయకట్టు చేసి సాగులోకి తెచ్చాను. అందినచోటల్లా అప్పులు చేశాను. పంట చేతికివస్తే అప్పులన్నీ తీర్చేస్తా."

"నర్సన్నా పొలం కోతకోసే మిషన్ వచ్చిందిగదా. ఆమిషన్‌తో కోయించు. కూలీలతో కోయిస్తే లేటవుతంది. మిషన్‌తో అయితే రెండురోజుల్లో పనిపూర్తవుతుంది." సలహా ఇస్తూ అతడిపక్కన కూర్చున్నాడు సత్తయ్య. అతడివైపు అసహనంగా చూశాడు నర్సింలు.

"మిషన్‌తో కోయించను. కూలీలతోనే కోయిస్తా. ఎన్నిరోజులైనా ఫరవాలేదు. మనం మిషన్‌తో కోయిస్తే కూలీ చేసుకునే జనం ఎట్లా బ్రతకాలి? డబ్బున్నవాడు మిషన్‌ను కొనుక్కొస్తాడు. మనంమళ్లీ వాడి ఇల్లే నింపడమేమిటి...? నేలతల్లి కరుణించి పంట పండింది. మనం నలుగురికి అన్నం పెట్టాలి." దృఢంగా అన్నాడు నర్సింలు.

సత్తయ్య నర్సింలును వెర్రివాడిని చూసినట్టు చూశాడు.

"ఏమిటి నర్సన్నా నీ చాదస్తం. పదెకరాల పొలాన్ని కూలీలతో కోయిస్తే ఎంత ఖర్చవుతుందో, ఎన్ని రోజులవుతుందో తెలుసుకునే అంటున్నావా...? నీకు తెలియదు. ఒకరుచెబితే వినవు. నామాట విను. మిషన్‌తో కోయించు. రెండురోజుల్లో ధాన్యం ఇంట్లో ఉంటుంది. కూలీలకయ్యే ఖర్చులో సగం అవుతుంది" అంటూ సత్తయ్య లేచాడు. పొలం వద్దకు బయలుదేరాడు.

నర్సింలు కూడా లేచి నిలబడ్డాడు. మరోసారి పొలంవైపు తృప్తిగా చూశాడు. ఆయకట్టు చేసేప్పుడు పడినకష్టం గుర్తొచ్చింది. కష్టానికి తగిన ఫలితం దక్కింది అనుకుంటూ ఇంటివైపు నడిచాడు. ఇంట్లోకి అడుగుపెట్టగానే భార్య లక్ష్మిఎదురొచ్చింది. ఆమెమొహం సంతోషంతో వెలిగిపోతున్నది. కారణమేమిటని అడిగాడు నర్సింలు.

"మంచివారికెన్నడూ చెడు జరగదు. ఫైనాన్స్ రాజు వచ్చాడు. ఈ రోజు సాయంత్రం డబ్బులు ఇస్తానన్నాడు. చిట్టీకట్టిన డబ్బులు, ఫైనాన్స్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన డబ్బులు అసలు మాత్రమే ఇస్తానన్నాడు. నేను వడ్డీకూడా ఇమ్మన్నాను. ఫైనాన్స్ నష్టాల్లో ఉందని బ్రతిమాలాడు. జాలితలచి సరేనన్నాను." నవ్వుతూ చెప్పింది లక్ష్మి. వచ్చినడబ్బుతో ఏమేంచేయాలో అప్పుడే నిర్ణయించుకున్నట్టుంది. భర్తతో ఆవిషయం కూడా చెప్పింది.

"ఆ డబ్బు రాగానే ముందుగా అప్పులన్నీ తీర్చేయాలి. పొలం కొరకు, పొలం కొరకు అని నా మెడలో పిసరంత బంగారం కూడా లేకుండా చేశావు. మూడుతులాల బంగారం కొని పుస్తెలతాడు చేయించాలి. అమ్మాయికి కూడా ఒక బంగారుగొలుసు

చేయించాలి. ధాన్యం అమ్మినడబ్బు చేతికి రాగానే అమ్మాయి పెళ్లి చేసేద్దాం."

భార్యవైపు నమ్మలేనట్టు చూశాడు నర్సింలు. రాజు వచ్చి డబ్బులు ఇస్తాడన్నది అతడి అపనమ్మకానికి కారణం. రాజు ఆ ఊరి వాడే. నర్సింలుకు వరుసకు తమ్ముడవుతాడు. స్నేహితులతో కలిసి సిరిసిల్లలో ఫైనాన్స్ పెట్టాడు. ఫైనాన్స్ తరఫున చిట్టీలు నడిపించారు. నెలకు ఐదువందల చొప్పున చిట్టీ కట్టమని ఒకనాడు నర్సింలు వద్దకు వచ్చాడు. రెండు సంవత్సరాలుంటుందని నెలనెలా కారు, బంగారం లాంటి బంపర్ బహుమతులుంటాయని చెప్పాడు.

రెండు సంవత్సరాల వరకు ఏ బహుమతి రాకుంటే అప్పటినుండి ఐదేండ్ల తర్వాత రెండింతల డబ్బు ఇస్తానన్నారు. అలాకాకుంటే స్కీం లాస్ కింద కొంతడబ్బును కట్‌చేసుకుని మిగతాది ఇస్తానని చెప్పాడు. అదృష్టం బావుండి ఏదైనా బంపర్‌ప్రైజ్ తగిలితే లక్షాధికారులవడం ఖాయం అని చెప్పాడు. గోరంతలు కొండంతలు చేసి అరచేతిలో స్వర్గం చూపించాడు. లక్ష్మి ప్రోద్బలంమీద చిట్టీలో చేరాడు. నర్సింలు.

కూతురు పెళ్లికని జమచేసుకున్న డబ్బుల్ని ఫైనాన్స్‌లో పెట్టాడు. ఏ బ్యాంక్‌లోనైనా మూడున్నర సంవత్సరాలలో రెట్టింపుకావని ఈ ఫైనాన్స్‌లో వేస్తే రెట్టింపు ఇస్తానని ఆశ చూపాడు రాజు. నర్సింలు ముందుగా ఒప్పుకోలేదు. లక్ష్మి బలవంతం మీదనే ఒప్పుకున్నాడు.

రెండు సంవత్సరాలు గడిచాయి. చిట్టీ పూర్తయింది. అప్పుడే ప్రభుత్వం లక్కీడ్రాలను నిషేధించింది. ఫైనాన్స్‌లు మూతపడ్డాయి. రాజు కనిపించలేదు. ఊరిలోకి ఒకటి రెండుసార్లు వచ్చాడు. డబ్బులు ఇవ్వమని అందరూ నిలదీస్తే ఎక్కడికో పారిపోయాడు.

"రాజు రావడమేమిటి లక్ష్మి మన ఒక్కరికే కాదు ఊరిలో చాలామందికి డబ్బు ఇవ్వాలి. అంతడబ్బు ఎక్కడినుండి తెచ్చాడు. నాకు అనుమానంగానే ఉంది." నులకమంచం వాల్చి కూర్చుంటూ అన్నాడు నర్సింలు.

భర్త పక్కనే కూర్చుంటూ చెప్పింది లక్ష్మి. "మీ డబ్బులు ఇస్తాను రండీ అంటూ వాడు మనదగ్గరికి వస్తడాఏంటీ...? మన ఊరివారే కొంతమంది వెళ్లి హైదరాబాద్ నుండి తీసుకొచ్చారట. డబ్బులివ్వకపోతే పోలీసుల కప్పగిస్తామని చెప్పారట. ఈ రోజు సాయంత్రం అందరికీ డబ్బు ఇస్తానన్నాడు. వచ్చేప్పుడు కొంతడబ్బు తీసుకొచ్చాడట. మరికొంత డబ్బుకొరకు పొలం అమ్మాడట."

నర్సింలుకు సంతోషం వేసింది. ఆనందంతో అతడి కళ్లు మెరిసాయి.

"అది మనం కష్టపడి సంపాదించిన డబ్బు లక్ష్మి. అందుకే మనకు తిరిగివస్తుంది. ఇక మన కష్టాలన్నీ తీరిపోయాయి. పంటకూడా బాగానే పండింది. మూడువందల బస్తాలకు పైనే వచ్చేట్టుంది ధాన్యం. పురుగు, రోగం ఏదీ తగలకుండా పెరిగింది వరిపైరు. మొదటిసారి పంటకూడా దిగుబడి తగ్గుతుందేమోననుకున్న,అదృష్టం బాగుండి అలాజరగలేదు. కష్టానికి తగిన ఫలితం దొరికింది." తృప్తిగా చెప్పాడు భార్యతో.

"భోజనం చేసి అలా బయటకు వెళ్లిరండి. రాజు ఎవరికైనా వడ్డీ ఇస్తానన్నాడేమోకనుక్కోండి. రోజులు ఎలాఉన్నాయి! బలమున్నవాడిదే రాజ్యం. ఎవరైనా బెదిరించి అడిగితే వడ్డీకూడా ఇస్తాడు. అలా ఇస్తున్నాడని తెలిస్తే మనం కూడా దబాయించి అడగవచ్చు" హితబోధ చేస్తున్నట్టుగా చెప్పింది లక్ష్మి.

"శాంతి ఎక్కడ" ?కూతురు కనిపించకపోవడంతో అడిగాడు నర్సింలు.

"నేనే షాప్‌కి పంపించిన" అటూ భర్తకు భోజనం వడ్డించింది. భోజనం చేసి బయటకు వెళ్లాడు నర్సింలు. ఎక్కడవిన్నా రాజు గురించే మాట్లాడుకుంటున్నారు. నర్సింలుకు జాలి వేసింది. రాజు మాత్రం ఏంచేస్తాడు. లక్షల బహుమతులనగానే ఆశపడి చేరారు. మిగతా పార్టనర్స్ ఎలాంటివారో పాపం. వారందరు వీడినే నష్టపరిచారేమో! అబద్ధపు లెక్కలు చూపించి నమ్మించారేమో అనుకున్నాడు.

ఈ అభిప్రాయాలనే ఒకరిద్దరి వద్ద బయట పెట్టాడు కూడా. వారు నర్సింలు వైపు ఎగాదిగా చూసి "ఇలా ప్రచారం చెయ్యమని చెప్పి నీకేమైనా ఇచ్చాడావాడు" అన్నారు. వారు అలా అర్థం చేసుకుంటారని ఊహించని నర్సింలు మౌనంగా ఉండిపోయాడు.

అక్కడక్కడా తిరిగి ఇల్లు చేరుకున్నాడు నర్సింలు. ఇంట్లోకి అడుగుపెట్టగానే అడిగింది లక్ష్మి.

"ఏమంటున్నారు భయటజనం. అసలు ఇస్తున్నాడటనా వడ్డీకూడా ఇస్తున్నాడటనా...?"

ఏమని చెప్పాలో తెలియలేదు నర్సింలుకు. వాస్తవంగా అతడు ఆ విషయం గురించి ఎవరినీ అడగలేదు. అసలు అడగాలని పించలేదుకూడా. అతడు పొలాన్ని అమ్మి బాకీ తీరుస్తున్నాడనగానే ఎందుకో అతడి హృదయం ద్రవించింది. ఏం చెప్పకపోతే బాగుండదని అబద్ధం చెప్పాడు.

"అందరికీ అసలు మాత్రమే ఇస్తానన్నాడట. ఆమాత్రమైనా వస్తుందని ఎవరూ ఏమనడంలేదు. అందరికీ సంతోషంగానే ఉంది.

ఆ మాటలకు లక్ష్మిమొహంలో తృప్తి కనబడింది. తను ఫెయిల్ అయ్యానని తెలిసిన విద్యార్థికి పక్కింటి కుర్రాడు కూడా ఫెయిలయ్యాడని తెలిసినప్పుడు కలిగే తృప్తిలాంటిదది. అది గమనించి నవ్వుకున్నాడు



## సయీఫ్‌కు తోడుగా...

ఉందట ప్రీతీజింతా. కుందన్‌షా చిత్రం 'ఫ్రెండ్స్' చిత్రీకరణ జరుగుతుండగా, జరిగిందది. ఫైట్ మాస్టర్ టిన్నూవర్మ ఓ హెవీ యాక్షన్ దృశ్యాన్ని చేయిస్తుండగా, సయీఫ్ అలీఖాన్, తను నడుపుతున్న బైక్ మీద నుంచి పడిపోయాట్ట. రాళ్ళ మీదపడిన సయీఫ్ నుదురుకు గాయాలయ్యాయి. ముంబయి హాస్పిటల్‌కు చేరే వరకూ ప్రీతీ జింతా కూడా ఉందిట. ఆస్పత్రిలో చేర్చి, కుట్లువేశాక, అప్పుడు భార్య అమృతను పిలిపించారు. చక్కని సినిమా కథ అవుతుంది కదూ? అనుకుంటున్నారు జనం. ప్రస్తుతం కోలుకుంటున్న సయీఫ్ అలీకి ఆ తరువాత ఎన్ని కష్టాలో ఏంపాడో!



## అభిషేక్‌తో వద్దు!

ఇలా అంటున్నది ఓ హీరోయిన్ కాదు, హీరోయే! అదేమిటని ఆశ్చర్యపోతున్నారా? అనిల్‌కపూర్‌ను ఓ చిత్రంలో అభిషేక్‌బచ్చన్‌తో కలిసి నటించమంటే, తిరస్కరించాట్ట. 'మన్, తాళ్' చిత్రాల్లో సెకెండ్ హీరోగా, త్యాగశీలపాత్రలు ధరించాడు గనుక, ఇప్పుడు అభ్యంతరమేమిటని అడిగితే, అభిషేక్‌తో చేసేటంతగా తన వయసు పెరగలేదన్నాట్ట. అంతేకాదు, కొన్ని ఇతర చిత్రాలు కూడా అనిల్ ఒప్పుకోకపోవడానికి, సొంత చిత్రం 'హమారా దిల్ ఆప్‌కే పాస్‌హై' కారణం. దీంట్లో ఐశ్వర్యారాయ్ హీరోయిన్. 'తుమ్‌కో మేరీ కసమ్' అనే మరో చిత్రమూ చేస్తున్నాడు అనిల్. దీంట్లో హీరోయిన్ ప్రీతీ జింతా. దర్శకురాలు తనూజా చంద్ర. చిన్న వయసులో ఉన్న అమ్మాయిలతో నటించడం సరదాగా ఉంటుందిగానీ....!

నర్సింలు. "రేపు కోత మొదలెట్టాలి. కూలీలను పెట్టి కోయిద్దాం. ఈరోజే వారికి చెప్పేయ్. వరుసగా పదిరోజులు రమ్మనిచెప్పు." భార్యతో అన్నాడు నర్సింలు.

ఏదో చెప్పబోతూ ఆకాశంవైపు చూసి ఉలిక్కిపడింది లక్ష్మి. భయం పట్టుకుంది. "వామ్మో. మోగులు ఎర్రసాలు పడింది. పట్టపగలే మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈయేడు మామిడిచెట్లు విరగకాసాయి. మామిడిచెట్లు కాసి నేడు రాళ్లవాన (వడగళ్లవాన) తప్పకుండా ఉంటదంటారు. నాకేదో అనుమానంగా ఉంది" అంటూ బయటకు నడిచిఆకాశంకేసి పరిశీలనగా చూసింది.

అంతవరకూ నర్సింలు కూడా గమనించలేదు. ఆకాశం నిండా నల్లటిమేఘాలు. భయం భయంగా ఆకాశంకేసి చూశాడు. బోరున వర్షించడానికి సిద్ధంగా ఉంది ఆకాశం. అప్పుడే ఒక మెరుపు మెరిసింది. ఆ వెంటనే ఫెళఫెళమని ఉరుము, సన్నగా జల్లులు ప్రారంభమయ్యాయి. వానచినుకులతోపాటు చిన్నచిన్న మంచుగడ్డలు పడ్డాయి. వాటిని చూడగానే నర్సింలు గుండె దడదడలాడింది. లక్ష్మి నీరసంగా కూలబడిపోయింది.

వారి ఆవేదనతో పనిలేకుండా మొదలయిన వడగళ్లవాన ఉధృతమయింది. మొక్కజొన్నగింజల పరిమాణంలో మొదలయిన మంచుముక్కలు గులకరాళ్ల పరిమాణంలోకి మారాయి. మరికొద్దిసేపట్లో వాటి పరిమాణం మరింత పెద్దదయింది. ఉరుములు, మెరుపులతో ఆకాశం దద్దరిల్లింది. వడగళ్లవాన మరింత ఉధృతమైంది. నేలమీద మంచుగడ్డలు అంగుళం కూడా ఖాళీ లేకుండా పేరుకుపోయాయి.

నర్సింలు గుండె చెరువయింది. లక్ష్మి బేలగా రోదిస్తుంటే ఓదారుస్తున్నాడు. కాని లోలోపల అతడికి కూడా దుఃఖం తన్నుకువస్తుంది. అయిపోయింది. అంతా అయిపోయింది. తనఅందమైన కల కరిగిపోయింది. రాళ్లతాకిడికి వడ్లన్నీ రాలిపోతాయి. అప్పు అప్పుగానే మిగిలిపోతుంది. కూతురుపెళ్లి మళ్లీ వాయిదాపడుతుంది. తన బ్రతుకు మరింతగా దిగజారిపోతుంది. ఎలా...? నర్సింలు ఆక్రోషిస్తున్నాడు.

ఎడతెరిపిలేకుండా గంటవరకూ కురిసి ఆగిపోయింది వర్షం. ఆందోళనగా పొలం వద్దకు పరుగెత్తాడు నర్సింలు. అతడు ఊహించినదానికంటే ఎక్కువగానే జరిగింది నష్టం. వడ్లు పూర్తిగా రాలిపోయాయి. గంటక్రితం బంగారురంగుతో మెరిసిపోయిన పొలం యుద్ధభూమిలా మారిపోయింది. ప్రకృతి బీభత్సానికి ప్రత్యక్షసాక్షులుగా రాలిపోయిన గింజలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్నాయి. పైరు నేలమట్టమైపోయింది.

ఊహించని ఈపరిణామానికి పిచ్చివాడిలా మారాడు నర్సింలు. కళ్లవెంట నీరుకారుతున్నది. గంటక్రితమే తను కట్టుకున్న ఆశల మేడలు కుప్పకూలిపోయాయి. అతడు జీర్ణించుకోలేకపోతున్నాడు. ఆపొలం ఆయకట్టు చేసేప్పుడు అమ్మిన నగలు, చేసిన అప్పు గుర్తొచ్చాయి. చేతికందిన పంట కళ్లముందే కొట్టుకుపోతుంటే తట్టుకోలేకపోయాడు.

మనసు పూర్తిగా వికలమైపోయింది. పొలానికి చల్లగా మిగిలిన పురుగుమందు డబ్బాను బయటకు తీశాడు. ఘాటైన వాసన ఒక్కసారిగా గుప్పుమంది.

పురుగుమందు తాగబోతూ ఒక్కక్షణం ఆగిపోయాడు. కూతురు, భార్య గుర్తుకొచ్చారు. కూతురుపెళ్లి, అప్పులు గుర్తొచ్చాయి. తనమరణం వీటన్నింటికి పరిష్కారం కాదన్న విషయం గుర్తొచ్చింది. బ్రతికి సాధించాలి కానీ చచ్చిసాధించే దేముంది. భార్యబిడ్డలు అనాథలైపోతారు. ఈ పంటపోతే మరోపంట. కాదు కూడదనుకుంటే సగంపొలాన్ని అమ్మేస్తే సరి. లేదా ఇల్లు అమ్మేస్తే సరి! నేలతల్లిని నమ్ముకున్నవాడెవడూ చెడిపోడు. ఎప్పటికైనా ఫలితం దక్కక మానదు.

చేతుల్లోని పురుగుమందు డబ్బా జారిపోయింది. ధైర్యంగా లేచినెలబడ్డాడు నర్సింలు. కన్నీటిని తుడుచుకుని ఇంటికి చేరుకున్నాడు. భార్య బేలగా రోదిస్తూ కనబడింది. జరిగిన నష్టం ఆమెముందుగానే అంచనా వేసుకున్నట్టుంది. పాడైపోయిన పైరును చూసే ధైర్యం చాలక పొలం వద్దకు వెళ్లలేదు.

నర్సింలు కనబడగానే ఆశగా అతడిమొహంలోకి చూసింది. సగం ధాన్యమైనా చేతికి రాకపోతుందా అన్నది ఆమెఆశ. అతడిమొహంలోని దైన్యతను చూశాక ఆశ చచ్చిపోయింది. మీదపడి బావురుమంది. శాంత కూడా ఏడ్చింది.

భార్యను ఓదారుస్తుండగా వీధిలో ఏదో కలకలం వినిపించింది నర్సింలుకు. ఏ రైతు పొట్టలోకి పురుగుమందు దిగిపోయిందో! పంటదిగుబడిని పెంచుకోవాలన్న ఆశతో పురుగుమందును కొన్న రైతు నష్టపోయామన్న నిరాశతో అదే పురుగుమందును ఆశ్రయించాడో. చంపడమే తెలిసిన దానికేంతెలుసు ఎవరు చావాలో ఎవరు చావకూడదో! అనుకున్నాడు.

వీధిలో కలకలం ఎక్కువయింది. ఎవరో అరుస్తున్నారు. బూతులు తిడుతున్నారు. పరుగులు తీస్తున్నారు. ఏమిటో చూద్దామని బయటకు వెళ్లబోయిన నర్సింలు గుమ్మం ముందు రాజు ప్రత్యక్షమయ్యేసరికి విస్తుపోయాడు. ఆయాసంతో రొప్పుతున్నాడు రాజు. ఒంటి మీద దెబ్బలు వాతలుదేలాయి. బట్టలు చిరిగిపోయి ఉన్నాయి. ఏం జరిగిందో కొద్దిగా అర్థమైంది నర్సింలుకు.

## అయిపోయిందట!

ఏదో కాదు, రాణీముఖర్జీ, గోవింద ఎంత తిరస్కరించినా! ఒక్కోసారి వ్యాఖ్యానించకపోయినా, వాళ్ళిద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటూందని అనుకుంటున్నారు.



కారణం రాణి డేట్ల డైరీయే! అదెలా గంటున్నారా? కీర్తికుమార్ చిత్రం 'ప్యార్ దీవానా హోతాహై' రాణికి డేట్లు కుదరకపోవడంతో ఆగిపోయిందట.

విక్రమ్ భట్ చిత్రం 'తుమ్హారేలియే'కి కూడా డేట్లు లేకపోవడంతో, రాణికి బదులు ఊర్మిళా మాతోడ్కర్‌ను తీసుకున్నారు. పాపం, చీచీ భయ్యా (గోవింద ముద్దుపేరు చీచీ) కొత్త హీరోయిన్ ప్రీతీ జింతా మీద కవితలల్లి పాడుకుంటున్నాట్ట ప్రస్తుతానికి!

చూద్దాం గొడవ చల్లారుతుందో లేదో!

"పారిపోతున్నాడు పట్టుకోండి" ఎవరో అరుస్తున్నారు.

"వాణ్ణి నిలువునా నరికినా పాపంలేదు. మా సంసారాలన్నీ నాశనం చేశాడు." మరెవరో అంటున్నారు.

"వాడిని వాళ్లకు అప్పగించండి. నమ్మించి మోసం చేశాడు" లక్ష్మి అరిచింది భర్తతో ఆవేశంగా.

ఆమె నోరును నొక్కాడు నర్సింలు.

"చంపడం, చావడం ఏ సమస్యకు పరిష్కారాలు కావు. ఆవేశంలో ఉన్న రైతులు వీడిని ఏమైనా చేస్తారు. అసలే దెబ్బతిని ఉన్నారు. పంట పాడైపోయాక ఆవేశం, ఆవేదన, వారి చేత ఏదైనా చేయిస్తుంది. వీడికి ఇద్దరు పిల్లలున్నారు. వారికి తండ్రిలేని లోటు ఎవరు తీరుస్తారు? వీడు చస్తేమాత్రం పోలీసులు ఊరుకుంటారేంటి...? కేసులని, ఇంటరాగేషననీ ఎన్ని కుటుంబాలను విచ్ఛిన్నం చేయరు? ఎందరిని కోర్టుల చుట్టూ తిప్పరు...? ఎందరు నేరస్థులుగా మారరు? ఇన్ని చేసినా పోగొట్టుకున్న డబ్బులు తిరిగొస్తాయా...? అందరిక్షేమం కోసం మనం ఈ నిర్ణయం తీసుకోకతప్పదు. మన డబ్బు అతడినుండి వసూలు చేసుకోవడానికి ఎన్నో మార్గాలున్నాయి" అంటూ రాజును అటక ఎక్కించాడు.

ఆ రాత్రే నాలుగు కిలోమీటర్లు తోడుగావెళ్లి రాజును ముంబాయికి రైలుఎక్కించి వచ్చాడు నర్సింలు.

●